క్లుప్తంగా

మానేరు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వాగు ఉధృతిని పరిశీలిస్తున్న తహసీల్దార్

సుల్తానాబాద్‌రూరల్‌: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మానేరు డ్యాం గేట్లు ఎత్తివేయడంతో సుల్తానాబాద్‌ మండలం మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోందని, పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్‌ మధుసూన్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్‌ మండలం నీరుకుల్ల గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న మానేరు వాగును బుధవారం ఆయన పరిశీలించారు. అత్యవసరమైతే వెంటనే రెవెన్యూ, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం



సుల్తానాబాద్‌: సుల్తానాబాద్‌ మున్సిపల్‌ కార్యాలయంలో మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కాల్వ నారాయణ(శ్రీరాములపల్లి) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి రూ.10వేలు చైర్‌పర్సన్‌ ముత్యం సునీత, కమిషనర్‌ మల్లికార్జున్‌ అందజేశారు. కౌన్సిలర్‌ మమత, సంపత్‌ పాల్గొన్నారు.

నేర్చుకున్న శిక్షణతో ఉపాధి పొందాలి

మంథని: మండలంలోని నాగారం గ్రామంలో నేషనల్‌ అకాడమీ ఆఫ్‌ కన్‌స్ట్రక్షన్‌ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు 15రోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్‌ బూడిద మల్లేశ్‌ మాట్లాడారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న విద్య ద్వారా ఉపాధి పొందాలన్నారు. ట్రైనర్లు సంపత్‌, మల్లేషం, సునీత, కార్యదర్శి అనిల్‌ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లికి చెందిన పర్శ రామస్వామికి మంజూరైన రూ.22500 సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కును బుధవారం కాంగ్రెస్‌ మండల ఓబీసీ సెల్‌ అధ్యక్షుడు అల్లం కుమారస్వామి అందజేశారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు బాధితుడికి చెక్కు అందచేసినట్లు కుమారస్వామి తెలిపారు. కాంగ్రెస్‌ నాయకులు రాజ్‌కుమార్‌, శంకర్‌, శ్రీను, రమేశ్‌, సతీశ్‌, స్వామి, సంతోష్‌, సమ్మయ్య, రాజేందర్‌ పాల్గొన్నారు.

మున్సిపల్‌ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

మంథని: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు బుధవారం మున్సిపల్‌ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్‌ సతీశ్‌కు వినతిపత్రం అందించారు. డిమాండ్ల సాధనకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తున్నామని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్‌ అన్నారు.

ఉత్తమ టీచర్‌కు సన్మానం



కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని మడిపెల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న చిలువేరు కవితకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఈమేరకు కవిత స్వగ్రామం పెగడపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్‌ ఆరెల్లి సుజాత, పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు సన్మానించారు. మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్‌, ఎంపీటీసీ నిర్మల, బీఆర్‌ఎస్‌ మండల కన్వీనర్‌ గొడ్డు రాజకొమురయ్య, వార్డు సభ్యులు సతీశ్‌, శ్రీకాంత్‌ పాల్గొన్నారు.



జ్యోతినగర్‌: గోపిక వేషధారణలో చిన్నారి



జూలపల్లి: జూపిటర్‌ పాఠశాలలో ఉట్టి కొడుతున్న విద్యార్థులు



రామగుండం: వేషధారణలో చిన్నారులు



ధర్మారం: ఉట్టి కొడుతున్న విద్యార్థులు



పాలకుర్తి: యూనివర్సల్‌ పాఠశాలలో..



జ్యోతినగర్‌: గోపిక, కృష్ణుని వేషధారణలో..



సుల్తానాబాద్‌లో..

కృష్ణాష్టమి వేడుకలు

జిల్లాలో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం ఉట్టికొట్టారు. - సాక్షి నెట్‌వర్క్‌

క్రమశిక్షణతో సమాజంలో గుర్తింపు



ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం

గోదావరిఖని: క్రమశిక్షణ, సత్ప్రవర్తనతోనే సమాజంలో ఉన్నత స్థానం, గుర్తింపు లభిస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ అన్నారు. పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం రూ.30లక్షలతో నిర్మించనున్న అన్నదాన మంటపానికి భూమిపూజ నిర్వహించారు. మేయర్‌ బంగి అనిల్‌కుమార్‌, మున్సిపల్‌ కమిషనర్‌ నాగేశ్వర రావు, డిప్యూటీ మేయర్‌ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, అడ్డాల స్వరూప, బాల రాజ్‌కుమార్‌, కోఆప్షన్‌ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్‌ గుమ్మడి కుమారస్వామి పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంక్షేమానికి కృషి

నాయిబ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చందర్‌ అన్నారు. బుధవారం తిలక్‌నగర్‌లోని విశ్వంకమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ మేయర్‌ నడిపెల్లి అభిషేక్‌రావు, నాయకులు శంకర్‌గౌడ్‌, నారాయణదాసు మారుతి పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

యైటింక్లయిన్‌కాలనీ: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ పనిచేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ అన్నారు. రామగుండం కార్పొరేషన్‌ 19వ డివిజన్‌ న్యూమారేడుపాక గ్రామంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పెద్దమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మేయర్‌ బంగి అనిల్‌ కుమార్‌, కార్పొరేటర్లు సాగంటి శంకర్‌, తాళ్ల అమృత రాజయ్య, నాయకులు విజయ, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.

చేతివృత్తులకు తగిన ప్రోత్సాహం

కోల్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తులకు తగిన ప్రోత్సాహం అందిస్తోందని ఎమ్మెల్యే చందర్‌ కొనియాడారు. గోదావరిఖని ఆర్జీ1 కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్‌ చేనేత హస్తకళా ప్రదర్శనను బుధవారం ప్రారంభించారు. నగర మేయర్‌ బంగి అనిల్‌కుమార్‌, డిప్యూటీ మేయర్‌ అభిషేక్‌రావు పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెరుగుతుంది



పదోన్నతి పొందిన హెడ్‌కానిస్టేబుళ్లతో సీపీ

గోదావరిఖని: పోలీసుశాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్‌ కమిషనర్‌ రెమా రాజేశ్వరి అన్నారు. బుధవారం ఆర్మ్‌డ్‌ రిజర్వ్‌డ్‌ కానిస్టేబుల్‌ నుంచి హెడ్‌ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన 29 మందిని సీపీ అభినందించారు. కార్యక్రమంలో ఏఆర్‌ అడిషనల్‌ డీసీపీ రియాజ్‌ హుల్‌హక్‌, ఏఆర్‌ ఏసీపీ మల్లికార్జున్‌, ఆర్‌ఐలు దామోదర్‌, విష్ణుప్రసాద్‌, రామగుండం కమిషనరేట్‌ అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం పాల్గొన్నారు.

సీపీ అభినందన

రామగుండం పోలీస్‌ కమిషనరేట్‌ స్పెషల్‌ పార్టీ (డిస్ట్రిక్ట్‌ గార్డ్స్‌)లో పని చేస్తున్న 2020 బ్యాచ్‌ కానిస్టేబుళ్లు బొంకూరి మహేశ్‌, ఏఆర్‌ కానిస్టేబుల్‌ ఎండీ సైఫ్‌ అలీ సివిల్‌ ఎస్సైలుగా ఎంపిక కావడంపై సీపీ రెమా రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు.

ఊశన్నపల్లెను గ్రామ పంచాయతీగా ప్రకటించాలి



వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లె గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్‌ చేస్తూ బుధవారం సర్పంచు కొనుకటి మల్లారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తూ పాలకవర్గం తీర్మానం చేయాలని వారు సర్పంచును కోరారు. పాలకవర్గం తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని గ్రామస్తులు డిమాండ్‌ చేశారు. గ్రామస్తులు మేడిద రాములు, పి.రాజు, రాజయ్య, ముస్కు మధుకర్‌, శంకర్‌ సతీశ్‌, కృష్ణ, సంతోష్‌, అంజయ్య, సంపత్‌, మల్లయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్‌: గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్‌ మండలం కొదురుపాక గ్రామంలో హనుమాన్‌ టెంపుల్‌ వద్ద కమ్యూనిటీ హాల్‌ నిర్మాణం కోసం డీఎంఎఫ్‌టీ నిధులు రూ.10లక్షలు కేటాయించారు. కాగా బుధవారం ఎంపీపీ పనులను ప్రారంభించారు. సర్పంచ్‌ సాగర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్‌ మోహన్‌రావు, ఉపసర్పంచ్‌ మహేందర్‌, పీఆర్‌ జేఈ సతీశ్‌ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ గిరిజన తండాల అభివృద్ధికి నిధులు

ధర్మారం: ధర్మపురి నియోజకవర్గంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ ప్రత్యేక చొరవతో గిరిజనాభివృద్ధి శాఖ జీవో నెంబర్‌ 243 ద్వారా మండలంలోని గిరిజన తండాల్లో రోడ్డు నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మండలంలోని నర్సింగపూర్‌ గ్రామం నుంచి లంబాడి తండా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు, కొత్తూరు గ్రామం నుంచి తండా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.20లక్షలు, బంజేరుపల్లి నుంచి చిన్నతండా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, నాయకంపల్లి నుంచి తండా వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.25లక్షలు, కొత్తపల్లి గ్రామం నుంచి తండా వరకు బీటీరోడ్డ నిర్మాణానికి రూ.15లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ వెల్లడించారు.

✦ సీపీని కలిసిన బీఆర్‌ఎస్‌ నాయకుడు

సుల్తానాబాద్‌: రామగుండం సీపీ రెమా రాజేశ్వరిని బీఆర్‌ఎస్‌ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి జనగామ ప్రశాంత్‌రావు బుధవారం కలిశారు. రామగుండంలోని ఆమె కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

✦ బాధిత కుటుంబాలకు పరామర్శ

రామగిరి: మండలంలో ఇటీవల మరణించిన బుధవారంపేట గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను బుధవారం జెడ్పీ చైర్మన్‌ పుట్ట మధు పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన పెండ్రు వెంకట్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు శంకేషి రవీందర్‌ తదితరులు ఉన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్‌: మండల కేంద్రంలోని పిల్లిపల్లెకు చెందిన పిడుగు గౌరమ్మ, కిష్టంపల్లెకు చెందిన బర్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మృతుల కుటుంబాలను బుధవారం జెడ్పీచైర్మన్‌ పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, గడుప కృష్ణమూర్తి, బోనాల వెంకటస్వామి, రాసకొండ రవి, నీలం శ్రీనివాస్‌, బొల్లపెల్లి శంకర్‌గౌడ్‌, పిడుగు భీమలింగు ఉన్నారు.

✦ కాంగ్రెస్‌లో చేరికలు

కాల్వశ్రీరాంపూర్‌: మండలంలోని ఇదులాపూర్‌ గ్రామానికి చెందిన పలువురు బుధవారం కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. పలు పార్టీలకు చెందిన వారందరికీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదానందం, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్‌ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల కన్వీనర్‌ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచు మాదాసు సతీశ్‌, నాయకులు దేవేందర్‌, మోహన్‌రెడ్డి, మొగిలి పాల్గొన్నారు.

✦ లొంకకేసారంలో క్లోరినేషన్‌

రామగిరి: మండలంలోని లొంకకేసారంలో సర్పంచ్‌ ఎండీ మంజూర్‌ ఆధ్వర్యంలో గ్రామంలో క్లోరినేషన్‌ చేశారు. సీజనల్‌వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలకుండా బావుల్లో బ్లీచింగ్‌ పౌడర్‌, పరిసరాలను శుభ్రం చేయించారు.

✦ పోషకాహారం తీసుకోవాలి

పెద్దపల్లిరూరల్‌: చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూపర్‌వైజర్‌ పుష్పవతి అన్నారు. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటలో బుధవారం పోషణ్‌ అభియాన్‌ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు ఫహీమా సుల్తానా, రజనీ తదితరులు పాల్గొన్నారు.

✦ నేడు గ్రామాల్లో బీఎస్పీ పాదయాత్ర

జూలపల్లి: మండలంలోని రెండు గ్రామాల్లో బీఎస్పీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు అసెంబ్లీ నియోజకవర్గ కోకన్వీనర్‌ రేశబోయిన అఖిల తెలిపారు. మండల కేంద్రంలో ఆమె బుధవారం మాట్లాడుతూ ఉదయం వెంకట్రావుపల్లె, సాయంత్రం చీమలపేటలో నిర్వహించే పాదయాత్రలో నియోజకవర్గ అభ్యర్థి దాసరి ఉష పాల్గొంటారని చెప్పారు. అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

✦ అవయవదానం

పెద్దపల్లిరూరల్‌: తాను మరణిస్తే దేహాన్ని వైద్యకళాశాలకు అప్పగించాలనే గుంటి మొండయ్య (73) కోరిక మేరకు బుధవారం సదాశయ ఫౌండేషన్‌ ద్వారా రామగుండం మెడికల్‌ కాలేజీకి అప్పగించారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌కు చెందిన గుంటి మొండయ్య బుధవారం గుండెపోటుతో మరణించగా ఆయన పార్థివదేహాన్ని రామగుండం మెడికల్‌ కళాశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్‌ సభ్యులు అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు.

ఉపాధి కల్పనలో విఫలం



బీఎస్పీలో చేరిన యువకులతో దాసరి ఉష

పెద్దపల్లిరూరల్‌: విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో సీఎం కేసీఆర్‌ విఫలమయ్యారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష ఆరోపించారు. పెద్దపల్లిలో బుధవారం మున్సిపల్‌ కౌన్సిలర్‌ కార్తీక్‌ ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంఘీభావం

పెద్దపల్లిరూరల్‌: నేషనల్‌ హెల్త్‌మిషన్‌ (ఎన్‌హెచ్‌ఎం)లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్‌ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష డిమాండ్‌ చేశారు. లేనియెడల గద్దె దిగాలన్నారు.

ప్రజాస్వామ్యం మనుగడకు ఓటే కీలకం



వెన్నంపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, టీచర్లు

కాల్వశ్రీరాంపూర్‌: ప్రజాస్వామ్య మనుగడకు ఓటే కీలకమని అందుకే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్‌ జాహెద్‌పాషా అన్నారు. మండలంలోని వెన్నంపల్లి, మంగపేట గ్రామాల్లో బుధవారం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, మంగ, ఎంపీటీసీ దేవేందర్‌, ఆర్‌ఐ వైశాలి, వార్డుసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల్లేని సమావేశం ఎందుకు?

- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల అసంతృప్తి
- సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి: ఎంపీపీ లక్ష్మి



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

కమాన్‌పూర్‌: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి నిర్వహించే సమావేశాలకు సంబంధిత శాఖల అధికారులు హాజరుకానప్పుడు సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి మిషన్‌ భగీరథ, విద్యాశాఖతో పాటు పలుశాఖల డివిజన్‌, మండలస్థాయి అధికారులకు బదులు వారి వ్యక్తిగత సహాయకులు హాజరుకావడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశంలో వచ్చిన సమస్యలు పరిష్కరించకుండానే మళ్లీ సమావేశం నిర్వహించడంపై గుండారం సర్పంచ్‌ ఆకుల ఓదెలు, జూలపల్లి ఎంపీటీసీ శెవ్వ శంకరయ్య అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన సీసీరోడ్డు నిర్మాణం డ్రైనేజీ ఆనుకొని ఏర్పాటు చేయడంతో దారివెంట వెళ్లేవారు ప్రమాదాలకు గురువుతున్నారని, పనులను ఏఈ పర్యవేక్షణ చేయడం లేదని పీఏసీఎస్‌ చైర్మన్‌ ఇనగంటి భాస్కర్‌రావు ఆరోపించారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సమావేశంలో వైస్‌ ఎంపీపీ శ్రీనివాస్‌, ఎంపీటీసీలు కోలేటి చంద్రశేఖర్‌, బోనాల వెంకటస్వామి, గొడిసెల ఉమ, కోఆప్షన్‌ ఇంతియాజ్‌, సర్పంచ్‌లు నీలం సరిత, బొల్లపెల్లి శంకర్‌గౌడ్‌, ఇన్‌చార్జి ఎంపీడీవో శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలకు విద్యుత్‌ అందించాలి

- ఎంపీపీ దుర్గం విజయ
- అంతర్గాం మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ దుర్గం విజయ

రామగుండం: గ్రామాల్లో నిర్మించిన శ్మశాన వాటికలకు సత్వరమే విద్యుత్‌ సరఫరా చేసేందుకు గ్రామ సర్పంచ్‌లు తీర్మానం చేసి విద్యుత్‌ అధికారులకు సమర్పించాలని ఎంపీపీ దుర్గం విజయ అన్నారు. ఈ మేరకు బుధవారం అంతర్గాం మండల సర్వసభ్య సమావేశంలో పలు అంశాలు సభాదృష్టికి వచ్చాయి. గ్రామంలో పారిశుధ్య కార్మికులు చెత్తను తడి పొడిగా వేరువేరుగా సేకరించాలని, దోమలు, అంటువ్యాధుల నిర్మూలనకు ఫాగింగ్‌ చేయాలని ఎంపీవో మోతె సమ్మిరెడ్డి గ్రామాధికారులను ఆదేశించారు. మండల పరిధిలో హరిత లక్ష్యం 70 వేలుగా ఉందని, సత్వరమే గ్రామాల వారీగా ఉపాధిహామీ కూలీలతో మొక్కలు నాటించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల శివారులోని ఫారెస్టు భూముల్లో మొక్కలు, ఇతరత్రా ఉపాధి హామీ పనులు చేపట్టే ముందు అటవీశాఖ అధికారుల నుంచి అనుమతి పొందాలని సెక్షన్‌ ఆఫీసర్‌ రహ్మతుల్లా తెలిపారు. ఎస్సారెస్పీ కాలువలకు గండ్లు పడినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు సభాదృష్టికి తీసుకురాగా ఏఈ రమేశ్‌గౌడ్‌ సమాధానమిస్తూ వారం లోగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీవో భవనానికి రూ.2.13 లక్షల వ్యయంతో విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ బిగించాల్సి ఉండగా ఎంపీటీసీలు తీర్మానిస్తే విద్యుత్‌ శాఖకు బిల్లు చెల్లించనున్నట్లు ఎంపీపీ పేర్కొనడంతో సభ్యులు అంగీకరించారు. సమావేశంలో ఎంపీడీఓ బూక్య యాదగిరి, వైస్‌ ఎంపీపీ మట్ట లక్ష్మి, జిల్లా కోఆప్షన్‌ సభ్యుడు దివాకర్‌, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

బూత్‌ లెవల్‌ ఏజంట్లను నియమించుకోవాలి



సమావేశమైన ఆర్డీఓ హనుమ నాయక్‌

మంథని: నియోజకవర్గంలోని ఆయా పోలింగ్‌ కేంద్రాలకు బూత్‌ లెవల్‌ ఏజంట్లను నియమించుకోవాలని రాజకీయ పార్టీలకు మంథని ఆర్డీఓ హనుమ నాయక్‌ ఆదేశించారు. మంథనిలోని తన కార్యాలయంలో బుధవారం ఆయా రాజకీయ పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. పోలింగ్‌ బూత్‌కు ఒక ఏజెంట్‌ను పార్టీ నుంచి ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నియోజకవర్గంలో శాంతియుతంగా ఎన్నికల నిర్వాహణకు సహకరించాలని కోరారు. ఈ నెల19లోగా 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు.

ప్రతిఒక్కరూ లైఫ్‌ ఇన్సూరెన్స్‌ చేయించుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఆర్‌ఎం లక్ష్మణ్‌రావు

ఓదెల: ప్రతి ఒక్కరూ లైఫ్‌ ఇన్సూరెన్స్‌ చేయించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్‌ మేనేజర్‌ లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం ఓదెలలో ఎస్‌బీఐ లైఫ్‌ ఇన్సూరెన్స్‌ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఇటీవల ఓదెలకు చెందిన వంగ రాయమల్లు విద్యుత్‌ షాక్‌తో మృతిచెందగా అతడి భార్య వంగ రాజకుమారి, కుమారుడు అనిల్‌కుమార్‌కు రూ5.50లక్షల విలువ గల చెక్కు అందజేశారు. మాజీ సర్పంచ్‌ ఆకుల మహేందర్‌, ఉపసర్పంచు తీర్థాల కుమార్‌, బ్రాంచ్‌ మేనేజర్‌ సురేంద్ర, ఏరియా మేనేజర్‌ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

పెద్దపల్లిరూరల్‌: అంగన్‌వాడీల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్‌ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి డిమాండ్‌ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏఓ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సమస్యల సాధనకోసం ఈనెల 11 నుంచి సమ్మెకు దిగుతామని తెలిపారు. రామలక్ష్మి, సులోచన, రాజకుమారి ఉన్నారు.

సీడీపీవోకు సమ్మె నోటీసు

మంథని: 11 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు బుధవారం మంథనిలోని ఐసీడీఎస్‌ సీడీపీవో పద్మశ్రీకి సమ్మె నోటీసు అందించారు. జ్యోతి, వనజారాణి, సుగుణ, కనకలక్ష్మి, సులోచన, సునీత ఉన్నారు.

పాలకుర్తి: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్‌ చేశారు. ఈమేరకు బుధవారం మండల తహసీల్దార్‌ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. కమలేష్‌, రామలక్ష్మి, నిర్మల, వసంత, రత్నకుమారి పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం



సన్మానిస్తున్న వాసవీ, వనిత క్లబ్‌ ప్రతినిధులు

సుల్తానాబాద్‌: అవినీతి అక్రమాలు వెలికతీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వాసవీ, వనిత క్లబ్‌ రీజినల్‌ చైర్మన్‌ రాజన్న, డిస్ట్రిక్‌ జోన్‌ చైర్మన్‌ లింగమూర్తి, వాణి అన్నారు. బుధవారం రాత్రి వాసవీ వనిత క్లబ్‌ ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించారు. ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాదుల సుగుణాకర్‌, అధ్యక్షుడు కాసం సత్యనారాయణ, రమాదేవి, రవీందర్‌, హరీశ్‌, సుమ ఉన్నారు.